హుస్నాబాద్ బస్టాండ్‌లో సీసీ పనులు ప్రారంభం

హుస్నాబాద్, జూన్ 6: హుస్నాబాద్ బస్టాండ్ ఆవరణలో ఎట్టకేలకు సీసీ పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ బస్టాండ్ ఆధునీకరణ పనుల కోసం రూ.2కోట్ల నిధులు కేటాయించి పనులకు శంకుస్థాపన చేయగా కొన్ని రోజులుగా పనులు ముందుకు సాగడం లేదు. బస్టాండ్ ఆవరణలో సీసీ వేసేందుకు తీసిన గొయ్యిలో మురుగునీరు చేరి తీవ్ర దుర్గంధం వ్యాపిస్తుండగా ఈ నెల 4న 'నమస్తే తెలంగాణ' జిల్లా ప్రత్యేక స్పెషల్‌లో 'మురుగు పరుగు' అనే శీర్షికన వార్త ప్రచురితం అయ్యింది. దీనికి స్పందించిన సంబంధిత అధికారులు, కాం ట్రాక్టరు ఎట్టకేలకు గొయ్యి తీసిన ప్రదేశంలో కంకర పోసి చదును చేసి సీసీ వేసేందుకు గురువారం పనులు ప్రారంభించారు. ప్రయాణికు లు, ప్రజ లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హుస్నాబాద్ బస్టాండ్ ఆవరణలో కంకర పోసి చదును చేస్తున్న కాంట్రాక్టర్

మహిళ లకు సంక్షేమ పథకాలు చేరాలి

మిరుదొడ్డి, జూన్ 6 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందేలా అధికారులు కృషి చేయాలని డీఆర్డీవో జయదేవ్ ఆర్య అన్నారు. గురువారం మిరుదొడ్డి ఐకేపీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలన చేసి విద్యార్థులకు అందజేయాల్సిన యూనిఫామ్స్ వివరాలను ఐకేపీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఆయా పాఠశాలకు రెండు రోజుల్లో విద్యార్థుల యూనిఫామ్స్‌ను అందజేయాలని సూచించారు. ఎక్కడా కూడా అధికారులు అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. డీపీఎం రాజయ్య, ఐకేపీ సీసీలు బాల్‌రాజు, వైకుంఠం, ప్రభాకర్ పాల్గొన్నారు.

మిరుదొడ్డి ఐకేపీ కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఆర్డీవో జయదేవ్ ఆర్య

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

వర్గల్, జూన్ 6 : రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని, నకిలీ విత్తనాల అమ్మకం, స్టాక్‌రిజిస్టార్లు, ఇన్‌వాయిస్‌ల్లో తేడాలొస్తే కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారిజానకిరాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గౌరారంలో గల క్రిస్టల్ నియోప్రోటక్షన్ నిమిటెడ్ కంపెనీలో విత్తనాల గో దాంను వర్గల్ వ్యవసాయ అధికారిణి శేషశయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జానకిరాంరెడ్డి మాట్లాడుతూ రైతులక నాణ్యమైన విత్తనాలను అందించాలని, ఎప్పటికప్పుడు స్టాక్‌రిజిస్టర్లను పకడ్బందీగా నమోదుచేయాలని తేడా ఉంటే సదరు కంపెనీలపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో గౌరారం వ్యవసాయ సహాయవిస్తరణ అధికారి సంతోశ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గౌరారంలో విత్తనగోదాంను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం

జీలుగ విత్తనాల కోసం రైతుల ఎదురుచూపు

రాయపోల్, జూన్ 6 : వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలు పలు రకాల విత్తనాల కోసం విత్తనాల దుకాణాల వెంట తిరుగుతున్నారు. ఈ సంవత్సరం జీలుగ విత్తనాలు కొద్ది మోతాదులో మాత్రమే రాయపోల్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రానికి వచ్చాయి. వందలాది మంది రైతులు జీలుగ విత్తనాల కోసం ఎదురుచూస్తుండగా, కొంతమందికి దక్కగా మిగతా రైతులు నిరాశ చెందారు. జీలుగ విత్తనాలు ఆలస్యంగా రావడమే కాకుండా తక్కువ మోతాదులో రావడం గమన్హా. ఇప్పటికైనా రైతులకు కావాల్సినన్ని జీలుగ విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయాలని రాయపోల్ మండల రైతులు కోరుతున్నారు.

మహిళ లు అన్ని రంగాల్లో రాణించాలి

అవగాహన కల్పిస్తున్న జిల్లా బీసీ సంక్షేమాధికారిని సరోజ

గజ్వేల్, జూన్ 6: ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే మనకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని జిల్లా బీసీ సంక్షేమాధికారిణి సరోజ అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణలో భాగంగా మహిళ సాధికారతపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనాదిగా స్త్రీలు ఎదుర్కొంటున్న అవమానాలను ఎలా ఎదుర్కోవాలో తెలిపారు. ఎన్‌సీసీ అధికారులు మధుసూదన్‌రావు, రామ్‌హరి, భవానీ, అధికారులు మురళి, జానకిరాములు పాల్గొన్నారు.

కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి

కొమురవెల్లి/చేర్యాల, జూన్ 6 : మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి చొప్పరి రవి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ ప్రభాకర్‌కు మున్సిపల్ కార్మికుల వేతనాల విషయమై డిమాండ్లతో కూడిన వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ కార్మికులందరికీ జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఇప్పకాయల శోభ, వ్యవసాయ కార్మిక సంఘం చేర్యాల పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, పాక శ్రీను, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో పలు పోస్టులకు ఆహ్వానం

కొమురవెల్లి/ చేర్యాల, జూన్ 6 : చేర్యాల పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల అసిస్టెంట్ కుక్ (2), స్వీపర్ కమ్ స్కావెంజర్ (2) పోస్టులకు ఆహ్వానం పలుకుతున్నట్లు చేర్యాల ఇన్‌చార్జి మండల విద్యాధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అసిస్టెంట్ కుక్ కోసం 7వ తరగతి చదివిన స్థానిక మహిళలు 400 మందికి వంట చేసే సామర్థ్యం, అనుభవం కలిగిన వాళ్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్వీపర్ కమ్ స్కావెంజర్ పోస్టులకు 7వ తరగతి చదివి పరిశుభ్రం చేసేందుకు అనుకూలమైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తుతో పాటు 2 పాస్ ఫొటోలు, ఆధార్‌కార్డు జిరాక్స్, అనుభవ ధ్రువీకరణ పత్రాలు జతపరిచి ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు చేర్యాల పట్టణంలోని కేజీబీవీ పాఠశాలో అందజేయాలన్నారు.

మంత్రి రాజనర్సింహను కలిసిన డీసీసీబీ చైర్మన్

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 6 : మంత్రి దామోదర రాజనర్సింహను గురువారం మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి రైతులకు అన్నిరకాలుగా బ్యాంకు సేవలు అందించాలని దేవేందర్‌రెడ్డికి సూచించారు. డీసీసీబీ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, పోలీస కృష్ణ ఉన్నారు.

మంత్రి రాజనర్సింహతో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

మద్దూరులో బడిబాటను ప్రారంభిస్తున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

గజ్వేల్ మండలం రిమ్మనగూడలో బడిబాట ర్యాలీ

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

మిరుదొడ్డిలో బాడి బాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) శ్రీనివాస్‌రెడ్డి

మిరుదొడ్డి, జూన్ 6 : పల్లెల్లోని పోషకులు బడీడు పిల్లలను బడికి పంపించి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని మిరుదొడ్డి జడ్పీ పాఠశాల హెచ్‌ఎం ఎస్.వెంకట రామలింగం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం మిరుదొడ్డి మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హస్టల్ వార్డున్లు పాల్గొన్నారు.

ఘనంగా బడి బాట కార్యక్రమం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జూన్ 6 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి బడి బాట కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునంగా బడి బాట కార్యక్రమం

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 6 : సర్కారు బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో)శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోధన అందిస్తున్నట్లు తెలిపారు. విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. హెచ్ ఎంలు చంద్రశేఖరశర్మ, శ్రీశైలం, కస్తూర్బా ఎస్‌వో స్వప్న, ఉపా ధ్య యులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి, జూన్ 6 : పల్లెల్లోని పోషకులు బడీడు పిల్లలను బడికి పంపించి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని మిరుదొడ్డి జడ్పీ పాఠశాల హెచ్‌ఎం ఎస్.వెంకట రామలింగం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం మిరుదొడ్డి మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హస్టల్ వార్డున్లు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, జూన్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు వీలుగా నేటి నుంచి19వ తేదీ వరకు చేపట్టే బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధ్యాయులు బడి బాటను ప్రారంభించారు. బడీడు పిల్లలు బడిలో చేర్పించేలా అవగాహన కల్పిస్తున్నారు.

బడిబాటపై ఉపాధ్యాయుల ర్యాలీ

హుస్నాబాద్‌టౌన్, జూన్ 6: బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలనుంచి పలు వీధులమీదుగా ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కొండ్లె వాసుదేవరెడ్డి, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ బెజ్జంకి వరలక్ష్మి, ఏఈ సాయిప్రణీత్, స్వయం సహాయక సంఘాల సభ్యులు గడిపె రజిత, నర్సమ్మ, ఎగ్గోజు సుదర్శనాచారి, ఉపాధ్యాయులు వీరారెడ్డి, సువర్ణ వెంకటరమణారెడ్డి, సుభాశ్, రాజమల్లు, శ్రీనివాస్, మార్కెండేయ, రాజేందర్, రమేశ్, శ్రీధర్, రజిత, రాజమౌళి, భాస్కర్, సీఆర్‌పీలు జోత్స్న, స్వప్న తదితరులు ఉన్నారు.

సర్కారు బడుల్లోనే.. 'గుణాత్మక విద్య'

దుబ్బాక, జూన్ 6 : సర్కారు బడుల్లోనే విద్యార్థులకు గుణాత్మక విద్య అందుతుందని జీసీడీవో (గర్ల్ చైల్డ్ డెవలఫ్‌మెంట్ అధికారి) ముక్తేశ్వరి, దుబ్బాక ఎంఈవో ప్రభుదాస్ అన్నారు. గురువారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట, దుంపలపల్లితో పాటు మండలంలో హబ్షీపూర్, చీకోడ్, ఆకారం, పెద్దగుండవెల్లి తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఆర్పీ తాళ్ల నవీన్ కుమార్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో..

కొమురవెల్లి, జూన్ 6 : బడీడు పిల్లలను బడీలో చేర్పించాలని కొమురవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేశ్, మల్లేశం కోరారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో బాడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యారులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

బాడిబాటను విజయవతం చేద్దాం..

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 6 : బడిబాట కార్యక్రమాన్ని విజయవతం చేయాలని మండల విద్యాధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం దుద్దెడలో ఉపాధ్యాయుల ఆధ్వర్యం లో జరిగిన బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, జూన్ 6: బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో లక్ష్మప్ప కోరారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బెజ్జంకిలో పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు పాల్గొన్నారు.

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లిలో బడిబాటలో పాల్గొన్న ఎంఈవో ప్రభుదాస్

హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల బృందం

కొమురవెల్లి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

డీవిఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

సిద్దిపేట, జూన్ 6 : సిద్దిపేట జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని, అనుమతి లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అధికారులను కోరారు. గురువారం ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్ మూర్తి గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగెం మధు, జేరిపోతుల జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేశ్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శిరీష, నాయకులు చట్ల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

వినతిపత్రం అందజేస్తున్న గ్రామపంచాయితీ ఉద్యోగుల సంఘం నాయకులు

సిద్దిపేట అర్బన్, జూన్ 6 : గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరుతూ గురువారం సిద్దిపేట కలెక్టరేట్‌లో జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ర్యాగళ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవికి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి పరుశరాములు, నాయకులు ఉన్నారు.

అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో సిద్దిపేటకు కాస్యం

మెరిట్ సర్టిఫికెట్ అందుకుంటున్న జితేశ్

సిద్దిపేట, జూన్ 6 : హనుమకొండలో జరిగిన పదో తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో సిద్దిపేటకు చెందిన గాడిచర్ల జితేశ్ 300 మీటర్లను 48 సెకన్లలో పూర్తిచేసి బ్రాన్స్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ సెక్రెటరీ సారంగపాణి చేతుల మీదుగా గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేటకు డబుల్ బ్రాన్స్ మెడల్ రావడం అభినందనీయమని, మరిన్ని క్రీడల్లో చురుగ్గా పాల్గొని అవార్డులను పొందాలన్నారు. జితేశ్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గ్యాదరి పరమేశ్వర్, సెక్రెటరీ వెంకటస్వామి, కోచ్ కల్లపల్లి కృష్ణ అభినందించారు.

మృతదేహంతో ఆందోళన

మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్సై యూనుస్ అహ్మద్

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 6 : ఓ ఇంటి ముందు మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన నిర్వహించిన ఘటన మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై షేక్ యూనూస్ అహ్మద్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మర్మాముల గ్రామానికి చెందిన ఉప్పల పెద్ద కిష్టయ్య(70), అదే గ్రామానికి చెందిన సుందరగిరి రాములు అనే రైతుల మధ్య నాలుగేండ్లుగా భూ పంచాయితీ నడుస్తుంది. ఈ క్రమంలో గురువారం ఉదయం బోరు మోటర్‌ను రాములు అతడి కుటుంబ సభ్యులు ధ్వంసం చేసినట్లు కిష్టయ్య అల్లుడు రమేశ్ తన మామతో చెప్పాడు. దీంతో కిష్టయ్య బావి వద్దకు వెళ్లి ధ్వంస మైన బోరుమోటర్‌ను చూసి బాధతో కిందపడిపోయాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న రాయిపై పడడంతో కిష్టయ్య తలకు తీవ్రంగా గాయమై మృతి చెందాడు. కాగా, కిష్టయ్య మృతికి రాములు కారణమని ఆరోపిస్తూ కిష్టయ్య కుటుంబ సభ్యులు, బంధువులు రాములు ఇంటి ఎదుట మృతదేహంతో కొన్ని గంటల పాటు ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారికి నచ్చచెప్పి ఆందోళనను విరమింపచేశారు. మృతుడి అల్లుడు రమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రియాంక, అదనపు జూనియర్ సివిల్ జడ్జి

గజ్వేల్, జూన్ 6 : ఈ నెల 8న జరిగే జాతీ య లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు ఆదేశానుసారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో రాజీపడదగ్గ కేసుల పరిష్కారం జరుగుతుందని సత్వర, సమన్యాయం కోసం ఈ లోక్ అదాలత్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.

మల్లన్న ఆలయానికి వాటర్‌ప్యూరిఫైర్ అందజేత

కొమురవెల్లిలో వాటర్‌ప్యూరిఫైర్‌ను ప్రారంభిస్తున్న ఈవో బాలజీ

కొమురవెల్లి/ చేర్యాల, జూన్ 6 : తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లికార్జున స్వామి ఆలయానికి వరంగల్‌కు చెందిన యశ్వాల్ సోనియా అనే భక్తులు అన్నప్రసాద వితరణ శాల వద్ద భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన. రూ.4 లక్షల విలువ గల వాటర్ ప్యూరీఫైర్‌ను గురువారం ఈవో బాలజీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు శుద్ధి చేసిన నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో సొంత ఖర్చులతో వాటర్‌ప్యూరిఫైర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు మహదేవుడి మల్లికార్జున్, అర్చకులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

హుస్నాబాద్, జూన్ 6: అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని మెయిన్‌రోడ్డులో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి అమావాస్య రోజున పేదలకు అన్నదానం చేయాలనే లక్ష్యంతో కొన్ని నెలలుగా అన్నపూర్ణ సేవా సమితి గురువారం అమావాస్య కావడంతో పేదలకు అన్నదానం చేశారు. ప్రతినిధులు కొండా రవీందర్, నీరుమల్ల నాగరాజు, కొండ్లె రాజేశ్వర్, తేరాల మూరుతి, నార్ల లక్ష్మీనారాయణ, గౌరిశెట్టి రవీందర్, కొండూరి మహేందర్, నీల భాను, నూక సంపత్ కుమార్, రాగి సుధాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడు మృతి

కోహెడ, జూన్ 6 : కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన గుర్రం రాజిరెడ్డి (38) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. రాజిరెడ్డి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి భూమి దున్నిస్తుండగా పక్కనే ఉన్న చెట్టుపై తేనెటీగలు ఉండటంతో అటుగా ఇంటికి వెళ్తుండగా, కుప్పకూలి మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కోహెడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిషేధిత గుట్కా పట్టివేత

సిద్దిపేట టౌన్, జూన్ 6 : నిషేధిత గుట్కాను సిద్దిపేట వన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్ల పరిధి పోలీసులు గురువారం ఏకకాలంలో రైడ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. పట్టణంలోని సుభాశ్ రోడ్డు హరిహర హోల్‌సేల్ కిరాణా దుకాణం యజమాని శ్రీనివాస్ గుట్కా విక్రయిస్తునాడనే సమాచారం రాగా, టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశామని సీఐ లక్ష్మీబాబు చెప్పారు. రూ. 2.73 లక్షల విలువ గల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రోడ్డు సంజీవయ్యనగర్ సీఎస్ఆర్ హోల్ సేల్‌షాప్‌లో శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రభుత్వ నిషేధిత గుట్కాను అమ్ముతున్నాడని సమాచారంతో తనిఖీ చేశామని టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు. రూ.1.41 లక్షల విలువ చేసే గుట్కాను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశామని వివరించారు.

'చెత్త' వ్యాపారులపై చర్యలు తీసుకోండి

హుస్నాబాద్‌టౌన్, జూన్ 6 : రహదారులపై చెత్త వేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్‌సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మున్సిపల్ నుంచి ప్రతి ఇంటికీ చెత్తబుట్టలను పంపిణీ చేసినప్పటికి చెత్తను బుట్టల్లో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వకుండా రహదారులపై ఇష్టానుసారంగా వేస్తున్నారని వేణుగోపాల్‌రెడ్డి ఆరోపించారు. చెత్తను రహదారులపై వేస్తున్న వ్యాపారులకు నోటీసులు జారీచేయకుండా కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వేణుగోపాల్‌రెడ్డి విమర్శించారు. పట్టణాన్ని ఆపరిశుభ్రంగా మార్చుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని పక్షంలో మున్సిపల్‌కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని వేణుగోపాల్‌రెడ్డి హెచ్చరించారు.

సమస్యల పరిష్కారానికి సీఎం చొరవ చూపాలి

గజ్వేల్, జూన్ 6 : మల్లన్నసాగర్ భూ నిర్వాసిత గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చూడాలన్నారు. నిరుద్యోగులకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని లేనిపక్షంలో నిర్వాసితుల పక్షాన పోరాటాలు చేసి సాధించుకుంటామన్నారు.

గోమాతకు నామకరణం

సిద్దిపేట, జూన్ 6 : సిద్దిపేట పట్టణంలోని రావి చెట్టు హనుమాన్ దేవాలయం గోశాలలో ఆవుదూడకు నామకరణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజులా రాజనర్సు పాల్గొని గోమాతకు నామకరణం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు బచ్చు సుజాత రమేశ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంతోశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గజ్వేల్, జూన్ 6 : గజ్వేల్ పట్టణ సమీపంలో తూప్రాన్ రోడ్డులోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు శుక్రవారం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కులుగుతుందని డీఈ భానుప్రకాశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గజ్